# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

ఆదివారం | 20 | సెప్టెంబర్ | 2026 | పేజీలు 14 | www.manamepaper.com




# సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ దోస్తులు

### సిరిసిల్లలో 8 ఎకరాలు కబ్జా ఆధారాలు ఎక్కడ?
### సీఎం రేవంత్ రెడ్డి తలుచుకుంటే మూడు గంటల పని
### గణేశ్ విగ్రహాల నిమజ్జనోత్సవాలకు నీళ్లు లేవు
### కాలువలు, చెరువులు ఎండిపోయాయి
### ఎస్సారెస్పీ పరిధిలో కాలువల్లో నీళ్లు లేవు
### కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం పర్యటించారు. కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో గణేష్ విగ్రహాల నిమజ్జన ఉత్సవాలకు నీళ్లు లేవు, చెరువులు కాలువలు ఎండిపోయాయి, ఎస్సారెస్ పరిధిలో నీళ్లు లేవు, అని కేంద్ర హోం సహాయం మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల పర్యటనలో ఆరోపణలు చేశారు.**

**సిరిసిల్ల సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి) :** వినాయక నిమగ్న విషయంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.సీఎం వెంటనే జోక్యం చేసుకోవాలి అని కోరారు. తక్షణమే కాలువలకు నీళ్లు వదలాలి అని ఆయన సూచించారు.హిందు పండుగలను చులకనగా చూస్తే ఊరుకునేది లేదు అని మండిపడ్డారు.కాలువలకు నీళ్లు వదలకపోతే వినాయక విగ్రహాలను రోడ్లపై ఉంచాల్సి వస్తుంది, అని ఆయన తెలిపారు. శాంతి భద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. అని ఆయన వెల్లడించారు. పరిస్థితి చేయి దాటక ముందే నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా రివ్యూలు చెయ్యాలని ఆయన పేర్కొన్నారు.ప్రైవేట్ భూముల్లోకి వెళ్లే అధికారం ఎవరికీ లేదు అని ఆయన తెలిపారు. అధికార కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నారనే సోయి రానట్లుంది. అని ఆయన ఎద్దేవా చేశారు.ప్రభుత్వం వద్ద అన్ని ఆధారాలున్నప్పుడు..

- మిగతా 2లో..



# రాజకీయాలు ఎన్నికల వరకే.. అభివృద్ధి నిరంతర ప్రక్రియ

**రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం... అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా రూ.30 లక్షల వ్యయంతో నాలుగు డీటీఆర్ (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్)లను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ, మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.**

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. రాయికల్ మండలంలో గృహజ్యోతి పథకం అమలుకు సుమారు రూ.11.70 కోట్ల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ల కోసం డీడీ చెల్లించిన వారికి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వర్షాకాలంలో విద్యుత్ వినియోగం పెరిగినా వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఉచిత విద్యుత్‌తో పాటు రుణమాఫీ, రైతుభరోసా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

- మిగతా 2లో..



# డబుల్ ఇళ్లకు అవసరమైన మరమ్మత్తులు చేయించండి

**కరీంనగర్ సెప్టెంబర్ 19(మనం బ్యూరో) :** కరీంనగర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కు అవసరమైన మరమ్మతులు చేయించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో గృహ నిర్మాణ శాఖ, ఆర్ అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం..

- మిగతా 2లో..

# రాజకీయాలు ఎన్నికల వరకే.. అభివృద్ధి నిరంతర ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం వల్ల వారికి ఆర్థిక ప్రయోజనం కలుగుతోందన్నారు. రాయికల్ పట్టణ, మండల అభివృద్ధిలో భాగంగా మైతాపూర్-రామాజీపేట బ్రిడ్జి పనులు పూర్తి చేశామని, మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. బోర్నపల్లి-రేచపల్లి-తాట్లవాయి ప్రాంతాలకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ అంశంపై గత పాలకులపై ప్రశ్నలు సంధించారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దీనివల్ల కొత్త అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా రాయికల్ పట్టణ, మండల అభివృద్ధి ఆగదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ రాయికల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, రాయికల్ పట్టణ, మండల నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేదుకే ఎన్నికలు



మందమర్రి, సెప్టెంబర్ 19:(మనం న్యూస్) విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతాయుతమైన ప్రవర్తన, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే ఉద్దేశంతో భారత ఎన్నికల విధానాన్ని పోలిన రీతిలో విద్యార్థులకు నాయకత్వ ఎన్నికలు నిర్వహించారని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్ అన్నారు. శనివారం మందమర్రి మండలంలోని తెలంగాణ మోడల్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యాలయంలో 2026 -27 సంవత్సరానికి గాను విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్లీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మందమర్రి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులకు వారు చేపట్టిన పదవులను సూచించే బ్యాడ్జీలను, భుజమాలలను అలంకరించి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యార్థి నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సిఐ పర్స రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లేందుకు, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎన్నికల విధానంలో నాయకులను ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి చెడులను గుర్తించి సన్మార్గంలో నడవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చుకోవాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని వాటిని అవసరమైన మేరకు మాత్రమే వినియోగించాలని సూచించారు. సెల్ ఉపయోగం లో సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ రహదారి భద్రత నియమాలను పాటించాలని కోరారు. విద్యార్థులు ఒకరి పట్ల ఒకరు స్నేహభావంగా మెలగాలని సిఐ పర్స రమేష్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు ఆకట్టుకున్నాయి విద్యార్థుల ప్రతిభను చూసి కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

**ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులు**

స్కూల్ కెప్టెన్ గా జయశంకర్ ( సీఈసీ, ద్వితీయ సంవత్సరం) హెడ్ బాయ్ గా ఆడెపు చరణ్ (ఎంపీసీ, ప్రథమ సంవత్సరం), హెడ్ గర్ల్ గా సాహితి (సీఈసీ, ప్రథమ సంవత్సరం ), స్పోర్ట్స్ కెప్టెన్ గా చరణ్ (9 వ తరగతి), ప్రకృతి కెప్టెన్ గా యుక్త హాసిని (ఏసీఈ ప్రథమ సంవత్సరం) ఎన్నికయ్యారు.

# నాటి పోరాటం.. నేటి ప్రగతి

## -పొన్నం ముందుచూపుతోనే ఎన్ హెచ్ -563

కరీంనగర్ సెప్టెంబర్ 19(మనం బ్యూరో)..తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న సమయంలోనే ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధి, ప్రజల రవాణా సౌకర్యాల కోసం చేసిన కృషి నేడు ఫలితాలను ఇస్తోంది. వరంగల్-కరీంనగర్ - జగిత్యాల మార్గాన్ని జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలన్న నాటి డిమాండ్, ముందుచూపు ఫలితంగానే ఎన్.హెచ్ -563 రూపుదిద్దుకుంది.

**ఎంపీగా ఉన్నప్పుడే పోరాటం**

పొన్నం ప్రభాకర్ గారు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలోనే వరంగల్ నుంచి కరీంనగర్ మీదుగా జగిత్యాల వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రాధాన్యతను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మార్గాన్ని జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు పలుమార్లు లేఖలు రాసి డిమాండ్ చేశారు.

**2016లో కేంద్రం అధికారిక ధృవీకరణ**

పొన్నం ప్రభాకర్ లేఖలకు స్పందిస్తూ కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ 2016 మే 24న అధికారికంగా లేఖ జారీ చేసింది. ఈ మార్గాన్ని మార్చి 2014లోనే ఎన్.హెచ్ - ప్రకటించినట్లు, సుమారు 130 కిలోమీటర్ల మేర 4-లేన్ రహదారిగా అభివృద్ధి చేసేందుకు ఎన్ హెచ్ ఏ ఐ కి అప్పగించినట్లు నాటి కేంద్ర కార్యదర్శి సంజయ్ మిత్ర ఆ లేఖలో పేర్కొన్నారు.

**వరంగల్ - కరీంనగర్ హైవే పూర్తి**

నాడు పొన్నం ప్రభాకర్ గారు చేసిన కృషి, పోరాటం ఫలితంగా చేపట్టిన చీం-563లో వరంగల్- కరీంనగర్ మధ్య హైవే నిర్మాణం పూర్తై ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ రహదారి అందుబాటులోకి రావడంతో ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభించింది.

**కరీంనగర్ - జగిత్యాల పనులపై ప్రత్యేక దృష్టి**

కరీంనగర్- జగిత్యాల మార్గంలో ఉన్న సాంకేతిక మరియు ఇతర అడ్డంకులను తొలగించి పనులను వేగవంతం చేయాలని మంత్రి పొన్నం ఇప్పటికే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. కరీంనగర్ - జగిత్యాల మధ్య హైవే పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

**నాటి ఆలోచన.. నేటి అభివృద్ధి**

ప్రజల భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి, ప్రాంతీయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కోసం నాడు ఎంపీగా పొన్నం ప్రభాకర్ గారు చేసిన కృషి నేడు కార్యరూపం దాల్చుతోంది. నాటి పోరాటం - నేటి ప్రగతికి ఎన్ హెచ్ -563 ఒక నిదర్శనం అని మంత్రి కార్యాలయం పేర్కొంది.

# సీఎం రేవంత్ రెడ్డి, కేటిఆర్ దోస్తులు

మొదటి పేజీ తరువాయి

చర్యలు తీసుకునే దమ్ము లేదా?. అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ లక్ష కోట్ల భూదోపిడీ చేసిందని తేల్చడానికి మూడేళ్లు పట్టిందా? అని ఆయన మండిపడ్డారు. సీఎం స్థాయి వ్యక్తి తలుచుకుంటే 3 గంటల్లో అన్ని ఆధారాలు బయటపెట్టవచ్చు ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ దోస్తులు, అని జోష్యం చెప్పారు. అందుకే భూదోపిడీ టైం పాస్ పాలిటిక్స్ చేస్తున్నారు, అని విమర్శించారు. ఏబిసిసికి ఈఎంఐ కట్టడానికి సీఎం భూదోపిడీని అడ్డుపెట్టుకుని బేరసారాలు అడుతున్నారు. అని ఆయన అన్నారు. సిరిసిల్లో 8 వేల ఎకరాలను బీఆర్ఎస్ కబ్జా చేసిందనడానికి ఆధారాలేవి, అని ప్రశ్నించారు. ఆధారాలు చూపితే మేమే ఆ భూములను రక్షిస్తాం. అని ఆయన హామీ ఇచ్చారు. పేదలకు ఆ భూములను పంచుదాం, అని ఆయన వెల్లడించారు. ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చిల్లర రాజకీయాలు చేస్తున్నాయి, అని ఆయన ఆరోపించారు. దమ్ముంటే బీఆర్ఎస్ నేతల రూ.లక్ష కోట్ల భూదోపిడీకి సంబంధించి పూర్తి డాక్యుమెంట్లన్నీ బయటపెట్టాలి. అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తప్పు చేశామని క్షమాపణ చెప్పాలి. అని ఆయన పేర్కొన్నారు. 6 గ్యారంటీలు, తెలంగాణ అభివృద్ధిపై చర్చ లేకుండా అసెంబ్లీలో రాజకీయ డ్రామాలాడుతున్నారు, అని ఆయన మండిపడ్డారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఉందా?, కాంగ్రెస్ పార్టీపట్ల ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి చేయి దాటిపోయింది, అని ఆయన తెలిపారు .గణేశ్ నిమజ్జన ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం. మహారాష్ట్ర తరువాత అత్యంత అంగరంగ వైభవంగా నిమజ్జన ఉత్సవాలు జరిగేది తెలంగాణలోనే, అని ఆయన అన్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తియుత వాతావరణంలో నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొనాలి, కోరారు. తప్పుడు ప్రచారం నమ్మకుండా అధికారులకు సహకరిస్తూ ఉత్సవాల్లో పాల్గొనాలి, అని ఆయన ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం నిమజ్జన ఉత్సవాలు విజయవంతం జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయండి. నిమజ్జన ఉత్సవాలపై సీఎం స్థాయిలో సమీక్ష జరపాలి. శాంతి భద్రతలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రం అంటే బండి సంజయ్ పేర్కొన్నారు.

# డబుల్' ఇళ్లకు అవసరమైన మరమ్మత్తులు చేయించండి

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలు శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. ఇళ్ల వద్ద ప్రస్తుత పరిస్థితి, అవసరమైన మరమ్మత్తులు, కల్పించాల్సిన నీటి, విద్యుత్, రోడ్డు తదితర కనీస సౌకర్యాల గురించి చర్చించారు. అర్హులకు ఇల్లు అందించిన తర్వాత సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు ముందస్తుగా చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డీఈ ప్రవీణ్, ఆర్అండ్ బీ డీఈ శ్రీకాంత్, జేఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకి ఆర్థిక సహాయం

బుగ్గారం, సెప్టెంబర్ 19(మనం న్యూస్): జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామానికి చెందిన చాంద్ పాషా గుండెపోటుతో మరణించగా మరియు పులి లచ్చన్న అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి వేముల సుభాష్ ఇరు కుటుంబాలను పరామర్శించి వారి ఆర్థిక పరిస్థితి చూసి బాధిత కుటుంబాలకు 5 వేల చొప్పున మొత్తం 10 వేల ఆర్థిక సహాయం అందించారు. వారి పరిస్థితి ని సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల తిరుపతి, షేకల్ల సర్పంచ్ పర్స రమేష్, సిరికొండ సర్పంచ్, పంచిత ధర్మరాజు, ఉపసర్పంచ్ గజ్జెల విజయ్, యాస్వంత్ రావుపేట మాజీ సర్పంచ్ తాండ్ర సత్యనారాయణ రావు, మాజీ సర్పంచ్ బందారు నర్సయ్య, నాయకులు కుంట మహేష్, కేతిరెడ్డి తిరుపతిరెడ్డి, సుధీర్, సత్తన్న, కరణ్, గజ్జెల సత్తయ్య, దగ్గు మహేష్, గజ్జెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధుడి పై ఊరు కుక్కలదాడి

కాసిపేట, సెప్టెంబర్ 19(మనంన్యూస్)కాసిపేట మండలం సోమగూడెం కే పంచాయతి కేంద్రం లో శనివారం ఒక మహిళతో పాటు హనుమంతు, అనే వృద్ధుడి పై ఊరకుక్కలు దాడి చేసి గాయాలకు గురిచేశాయి. యింతకు ముందు లక్ష్మీనారాయణ అబ్బాయి, నారాయణ ల పై సైతం దాడి చేసిన సంఘటనలు వున్నాయి. గ్రామంలో కుక్కల బెడద పెరిగిందని, మనుషలపై దాడులకు పాల్పడుతున్నాయని, సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ, ప్రజావాణి లో పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని మాజీ ఉప సర్పంచ్ కనుకుల రాకేష్, స్థానికులు ఆవేదన వ్యక్తం చెశారు. ఇప్పటికైనా కుక్కల దాడుల నుండి ప్రజలకు రక్షణ కల్పించెందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నేడే ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు

మందమర్రి, సెప్టెంబర్ 19:(మనం న్యూస్) నేడే ఎస్ జి ఎఫ్ మంచిర్యాల జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల, బాలికల నెట్ బాల్ ఎంపిక పోటీలు మందమర్రిలో నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి యాకూబ్, ఆర్గనైజర్ రాం వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రోజున మందమర్రి పాత బస్టాండ్ ఏరియా హైదరాబాద్ కృష్ణవేణి పాఠశాలలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని వారు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే మంచిర్యాల జిల్లా క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రము, స్కూల్ బోనాఫైడ్, నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకొని రావాలని వివరించారు. ఆదివారం ఉదయం 9 గంటల కల్లా కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ ఆర్గనైజర్ రామ్ వేణుకు రిపోర్టు చేయాలని వారు కోరారు.

## ఏసీపీ మడత రమేష్‌ను కలిసిన గౌతమేశ్వరాలయ చైర్మన్ రాజు

మంథని,సెప్టెంబర్19(మనం న్యూస్) మంథని ఏసీపీ మడత రమేష్ ను శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండారాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా నూతనంగా గుండా రాజు నియమకమైన సందర్భంగా ఏసిపి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.త్వరలో గోదావరి తీరంలో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీని కోరారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతగా ఏసీపీ మడత రమేష్ ను శాలువాతో సన్మానించారు.



## చిన్న ఓదాల పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసుల పంపిణీ

మంథని సెప్టెంబర్ 19 (మనం న్యూస్) మంథని మండలం చిన్న ఓదల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు శనివారం గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య ఆధ్వర్యంలో ప్లేట్స్ గ్లాసులను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు శారద అధ్యక్షతన పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థి విద్యార్థుల వసతుల అంశాలపై విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల శ్రావణ్ కుమార్,వార్డు సభ్యులు మంథని లావణ్య,ముత్యాల చంద్రశేఖర్,ముత్యాల రాజేష్ తో పాటు పేరెంట్స్ లింగాల శేఖర్,గువ్వల పద్మ, మంథని.లావణ్య, చేదరజిత,మంతెన సుప్రియ,పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం తెచ్చిన భూచట్టం రద్దు చేయాలి



కాసిపేట, సెప్టెంబర్ 19(మనంన్యూస్)కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన భూచట్టం రద్దు చేయాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య డిమాండ్ చేశారు. కాసిపేట మండలం పల్లంగూడ పంచాయతి గోండుగూడా గ్రామంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యం లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో చిన్నయ్య పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం లో నడుస్తున్నది కక్ష సాధింపు ప్రభుత్వమని, పేదలు అంటే గిట్టదని ఆరోపించారు. ఎన్నికల హామీ లు నెరవేర్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పేదల కోసం కేసీఆర్ తీసుకువచ్చిన అనేక సంక్షేమ పతకాలను అమలు చెయడం లేదని అన్నారు.ఇపుడున్న ప్రభుత్వం 22ఏ అనే భూచట్టం తెచ్చి, పేదల భూములను నిషేధం భూముల చట్టం పరిధిలోకి తీసుకువచ్చారని తెలియచేశారు. అలా ఈ మండలం లో సైతం వేల ఎకరాల పేద ఆదివాసీల భూములు నిషేధిత జాబితా లో వున్నాయని అన్నారు. దాంతో రైతులు అవసరానికి అమ్మకాలు కుదరవు, ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ లు అందిరావు, మీ భూమి మీద హక్కులు కోల్పోతారని అన్నారు. అందుకే ప్రభుత్వం భూ చట్టాన్ని రద్దు చేసే వరకు బిఆర్ఎస్ పోరాడుతుందని, అన్ని వర్గాలు మద్దతు పాలకాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో మాజీ జడ్పీటిసి పల్లె చంద్రయ్య, మాజీ ఎంపిటిసి కొండబత్తుల రాంచందర్, పెద్దనపల్లి సర్పంచ్ కల్వల శరత్ కుమార్, ముత్యంపల్లి మాజీ సర్పంచ్ ఆడే బాదు, పార్టీ శ్రేణులు గొంది వెంకటరమణ, జాడి రాంచందర్, మంజుల రెడ్డి, మోటూరి వేణు, వాసుదేవ్, ఆదివాసి నాయకులు హనుమంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వెంగళాపూర్ మహిళా సంఘం భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి

గొల్లపల్లి సెప్టెంబర్ 19(మనం న్యూస్) : గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామంలో మహిళా సంఘం భవనానికి శుక్రవారం రోజున శంకుస్థాపన చేశారు గ్రామ సర్పంచ్ మేడిపల్లి రాంరెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి మాట్లాడుతూ వెంగళాపూర్ మహిళా సంఘం భవనం గురించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని అడిగిన వెంటనే 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ ఇచ్చినారు. ఈ సందర్భంగా మంత్రిగారికి మా గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఐకెపి కేంద్రం అనేది ముఖ్యంగా మా గ్రామ రైతులు మరియు మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక ముఖ్యమైన వేదిక. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మరియు మహిళల ఆర్థిక సాధికారతలో ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి.ఈ కేంద్రాల వల్ల కలిగే ముఖ్యమైన ఉపయోగాలు ఇక్కడ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు ఇక్కడే కొనుగోలు చేస్తారు, ఐకేపీ కేంద్రాల వల్ల మధ్యవర్తులు (దళారులు) రైతులను తక్కువ ధరకు కొని మోసం చేసే అవకాశం తప్పుతుంది.ఇక్కడ ధాన్యం తూకం వేసి, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన 24 నుండి 48 గంటల్లో డబ్బులు నేరుగా



రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయి. కాబట్టి ఈ కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగ కరంగా ఉన్నాయి. మరొకసారి మంత్రి గారికి మహిళా సంఘం భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నా రు . కార్యక్రమంలో సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి తో పాటు ఉప సర్పంచ్ ఇనిగంటి గంగయ్య వార్డు సభ్యులు పోషరాజులు, అంజవ్వ,లక్మీ, రాసమల్ల సురేష్ , మరియు శంకరయ్య ,జలంధర్ రెడ్డి రఘుపతి రెడ్డి ,అనంత రెడ్డి, రాజురెడ్డి ,మధురెడ్డి,అనిల్ రెడ్డి మల్లేష్ ,శ్రీను ,రాజన్న, గంగయ్య దశరథ్,ఇందయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సారంగాపూర్ ఎస్ఐపై విచారణ షురూ..

### విచారణ అధికారిని నియమించిన తెలంగాణ పోలీసు శాఖ

సారంగాపూర్ , సెప్టెంబర్ 19,(మనం): జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల ఎస్ఐ పాకాల గీతపై రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్ చేసిన ఫిర్యాదుపై తెలంగాణ పోలీసు శాఖ స్పందించింది. సర్పంచ్ సమర్పించిన ఫిర్యాదును డీజీపీ సమన్వయ విభాగం 080926/09441 నంబరుతో నమోదు చేసిన పోలీసు శాఖ.. ఫిర్యాదుపై విచారణ చేపట్టేందుకు ఈ నెల 18న విచారణ అధికారిని నియమించినట్లు సర్పంచ్‌కు ఫోన్ సందేశం ద్వారా సమాచారం అందించింది. ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి, ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలతో కూడిన నివేదికను సమర్పించాల్సిందిగా సంబంధిత అధికారికి బాధ్యతలు అప్పగించినట్లు పోలీసు శాఖ తెలిపింది. ఎస్ఐపై సర్పంచ్ తన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ అధికారి పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికంగా చర్చ జరుగుతోంది. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు బాస మహేష్ కోరుతున్నారు. విచారణ అధికారిని నియమించడంతో ఫిర్యాదుపై తదుపరి ప్రక్రియకు మార్గం సుగమమైంది. అయితే విచారణ పూర్తయ్యే వరకు ఫిర్యాదులోని ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించరాదు. విచారణలో వెల్లడయ్యే అంశాలు, పోలీసు శాఖ సమర్పించే నివేదిక ఆధారంగానే తదుపరి పరిణామాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఇక విచారణ అధికారి ఏ అంశాలను పరిశీలించనున్నారు.? ఫిర్యాదులోని ఆరోపణలపై ఎలాంటి నివేదిక సమర్పించనున్నారు.? పోలీసు శాఖ తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోనుంది.? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.



# గెలుపోటుముల కంటే భాగస్వామ్యమే ముఖ్యం



మందమర్రి, సెప్టెంబర్ 19:(మనం న్యూస్) పోటీలలో గెలుపోటుముల కంటే భాగస్వామ్యమే ముఖ్యం అని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సివిల్ డి జీ యం భాష అన్నారు. శనివారం మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన మందమర్రి ఏరియా డిపార్ట్మెంటల్ అథ్లెటిక్స్ పోటీలకు వారు ముఖ్యఅతిదులుగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ గెలుపోటములు శాశ్వతం కాదని,రాత్రి, పగలు లాగా వచ్చి పోతుంటాయని, పోటీల్లో పాల్గొనడమే క్రీడా స్ఫూర్తి అని వారు అన్నారు. ఓటమి మనలోని పట్టుదలను పెంచాలని, గెలుపు గమ్యాన్ని చేరుకోవడానికి సంకల్పం బలంతో, నిరంతర కృషితో విజయాన్ని కైవసం చేసుకోవాలన్నారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని చాటుతూ చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా స్థాయిలో విజేతలుగా నిలవాలని అన్నారు. ఇక్కడ గెలుపొంది కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి ఏరియాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. సింగరేణి క్రీడాకారులు అనునిత్యం బొగ్గుబాయిలో పనిచేసి శరీరక, మానసిక అలసటకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికుల మానసికల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సింగరేణి యాజమాన్యం క్రీడలకు పెద్దపీట వేస్తుందని ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. కార్మికులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలని, ఉత్పత్తి కన్నా రక్షణే ప్రథమం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం ఆఫీస్ సీనియర్ పిఓ సురేందర్, జి యం ఆఫీస్ ఎఫ్/ఎ సరిత డబ్ల్యు పి ఎస్ జి ఏ గౌరవ కార్యదర్శి కార్తీక్, ఏఐటీయూసీ ఆర్గనైజేషన్ కార్యదర్శి ఎగ్గేటి రాజేశ్వర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ క్యాప్టెన్ శ్రీనివాస్ తో పాటు వివిధ గనుల, డిపార్ట్మెంట్ల అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అరకాలపల్లెలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



చిగురుమామిడి, సెప్టెంబర్ 19(మనం న్యూస్): చిగురుమామిడి మండలం అరకాలపల్లె గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో కొలువైన గణనాథునికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు శనివారం రోజున గ్రామ మహిళలు ఒకే రంగు డ్రెస్ కోడ్ తో వచ్చి సామూహిక కుంకుమ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన చేసి గ్రామం సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం మహా అన్నదానం ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ఇలాగే భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు, ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో సుఖ సంతోషాలతో, అందరూ ఐక్యమత్యంతో ఉండాలని గణనాథుని వేడుకున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మహిళల్లో భక్తి భావంతో పాటు ఐక్యత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత చిట్యాల స్వాతి తిరుమలరెడ్డి, గ్రామ మహిళలు, యువకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు..



మంథని సెప్టెంబర్19 (మనం న్యూస్)గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు,ఎల్లంకి వంశీధర్ లతో కలిసి మంథని సీఐ బుద్దె స్వామి,ఎస్సై సందీప్ కుమార్,పోలీస్ శాఖ అధికారులతో గోదావరి నది వద్ద ఏర్పాట్లు,గణేష్ నిమజ్జన మార్గం, నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు,పారిశుధ్య నిర్వహణ,విద్యుత్ సౌకర్యాలు,ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. నిమజ్జన మార్గంలో పారిశుధ్య నిర్వహణ,విద్యుత్ సౌకర్యాలు,ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గణేష్ నిమజ్జన కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల రమేష్,లైశెట్టి రాజు, గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ చైర్మన్ వంగల తిరుమలేష్,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ప్రభాకర్ రెడ్డి సతీమణి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



మంథని సెప్టెంబర్19 (మనం న్యూస్) : హైదరాబాద్లో మంథని మండలం సూరయ్యపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు, న్యాయవాది మాదాడి ప్రభాకర్ రెడ్డి సతీమణి మాణిక్యమ్మ ద్వాదశ దిన కర్మ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాణిక్యమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాదాడి ప్రభాకర్ రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాణిక్యమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గజానన యూత్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు సన్మానం



మంథని సెప్టెంబర్19 (మనం న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని పద్మశాలి వీధిలో గజానన యూత్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులను, దేవాలయ చైర్మన్ లను,నాయకులను, గజానన యూత్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. శనివారం గణనాథులను మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల.సహేందర్ రెడ్డి,మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు, గౌతమేశ్వర ఆలయ చైర్మన్,పలువురిని గజానా యూత్ సభ్యులు శాలులతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గజానన యూత్ సభ్యులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

# ముంపు గ్రామాలుగా ప్రకటించాలి

కాసిపేట, సెప్టెంబర్ 19(మనంన్యూస్)కాసిపేట మండలం సోమగూడెం కే గ్రామ పంచాయతి పరిధి ఎన్టీఆర్ కాలనీ, ట్యాంక్ భస్తీ గ్రామాలను కెకె ఓసి ముంపు గ్రామాలుగా ప్రకటించాలని ప్రజలు శనివారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ అందుబాటు లో లేక పోవడం తో కార్యాలయం ఏవో ఖాదర్ కు, సర్పంచ్ కునుసోత్ చైతన్య ఆధ్వర్యంలో ప్రజలు వినతిపత్రం అందించారు. ఓసి బ్లాస్టింగ్ లతో నివాసాలు, వాటి గోడలు కూలడం, పగుళ్ళు తెలడం, దుమ్ము, దూలి గ్రామాలను కప్పి వేయడం, బ్లాస్టింగ్ వలన వచ్చే మందు వాసన లతో చాలా యిబ్బందులు పడుతున్నామని, ఒక్కొక్క సారి నిద్రలేని రావుత్రుళ్ళు గడుపుతున్నామని, భయం భయంగా బతుకుతున్నామని గ్రామస్థులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందుకని గ్రామాలను ఓసి ముంపు గ్రామలుగా ప్రకటించి ఆదుకోవాలని కోరుతున్నారు.



# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జమ్మికుంట, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): విద్యార్థులు చిన్ననాటి నుంచే చట్టాలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని హుజురాబాద్ కోర్టు సెకండ్ అడిషనల్ జడ్జి వీణ ప్రణతి సూచించారు. జమ్మికుంట మండలం గండ్రపల్లి సమీపంలోని సాంఘిక సంక్షేమ (బాలికల)గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ... ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి తెలుసుకోవడంతో పాటు, ఇతరుల హక్కులను గౌరవించడం కూడా బాధ్యతగా భావించాలన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే సమాజంలో జరిగే అన్యాయాలను గుర్తించి సరైన మార్గంలో స్పందించగలరని తెలిపారు. బాలల హక్కులు, బాల్యవివాహాల నిరోధం, బాల కార్మిక వ్యవస్థ, మహిళల రక్షణ, సైబర్ నేరాలు తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎస్సై సంజీవ్ మాట్లాడుతూ... సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఫొటోలు, బ్యాంకు వివరాలు తదితరాలను పంచుకోవద్దని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా 112కి ఫోన్ చేయాలని సూచించారు. గండ్రపల్లి గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ... చట్టం ప్రతి ఒక్కరికీ సమానమేనని, న్యాయం పొందేందుకు అందరికీ హక్కు ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు న్యాయపరమైన ప్రశ్నలకు జడ్జి సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రేపాల ఇందిర, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 19,(మనం న్యూస్ ) : బెల్లంపల్లి పట్టణం, పరిసర ప్రాంతాలకు చెందిన వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే పోచమ్మ చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ , సబ్ కలెక్టర్ మనోజ్ , తహసీల్దార్, మున్సిపల్,పోలీస్,శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయక విగ్రహాలు వచ్చే మార్గం, నిమజ్జనం అనంతరం బయటకు వెళ్లే మార్గం,పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నిమజ్జన శోభాయాత్ర సజావుగా సాగేందుకు శోభాయాత్ర మార్గంలో ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చి, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. ప్రస్తుతం అవసరమైన తాత్కాలిక ఏర్పాట్లు చేపడుతున్నారని, సబ్ కలెక్టర్ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నిమజ్జన ప్రాంతంలో తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో డ్రెడ్జింగ్ ద్వారా లోతును పెంచడంతో పాటు అవసరమైన ఇతర ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ తరపున మూడు షిఫ్టుల్లో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు 2,800 వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో నిర్వాహకులు, ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన చెరువులు, నిమజ్జన పాయింట్ల వద్ద



చిన్నపిల్లలు, వృద్ధులు,ఈత రాని వ్యక్తులు నీటి వద్దకు వెళ్లకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.గూడెం,గోదావరి, చెన్నూర్ టౌన్, బెల్లంపల్లి,తాండూర్ తదితర ప్రాంతాల్లో కూడా నిమజ్జన ఏర్పాట్లు చేపడుతున్నందున ఆయా ప్రాంతాల్లోనూ భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.ప్రధాన నిమజ్జన పాయింట్ల వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలు, కేబుల్ వైర్ల ఎత్తును ముందుగానే పరిశీలించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అన్ని నిమజ్జన పాయింట్లను జియో ట్యాగింగ్ చేసి, అధికారులు పగలు, రాత్రి వేళల్లో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. డీసీపీ వెంట బెల్లంపల్లి రూరల్ ఇన్‌స్పెక్టర్ హనోక్ ,బెల్లంపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నారు.

# నూతన రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిని అభినందించిన నాయకులు



మంథని సెప్టెంబర్19 (మనం న్యూస్) : కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్,మంథని మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఆరెల్లి కిరణ్ గౌడ్ ను శాలువతో సత్కరించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆరెల్లి కిరణ్ గౌడ్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నూతన బాధ్యతను స్వీకరించిన సందర్భంగా శాలువాలతో సత్కరించి,హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులకు కిరణ్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆరెల్లి కిరణ్ గౌడ్ కి రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఈ నూతన బాధ్యతలు స్వీకరించడంతో నాయకులు, కార్యకర్తలు, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,సర్పంచులు జాడి.రామస్వామి, గుమ్మడి సమ్మయ్య, రంగుసత్యనారాయణ,తోట పోశం, బెల్లంకొండ సత్యనారాయణ రెడ్డి,గట్టు దామోదర్,మాజీ సర్పంచ్ దొరగొల్ల శ్రీనివాస్,అక్కపాక సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ తల్లిదండ్రులు అజ్మీర గంగాధర్ నాయక్‌ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

మల్లాపూర్ సెప్టెంబర్, 19(మనం న్యూస్ ) మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయుల సమీక్షా సమావేశం (ఆవీ) శనివారం రోజున నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతిని తల్లిదండ్రులతో చర్చించారు.పిల్లలు పాఠశాల నుండి ఇంటికి వచ్చాకా తల్లితండ్రులు కనీసం ఒక ఘంటా పాటైనా సమయం కేటాయించాలని వారు చేసే హోమ్ వర్క్ చూడాలని ఏదైనా సమస్య ఉంటే మాకు తెలియచేయాలని తెలిపారు.అలాగే వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని,మీ అందరి సహకారంతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన పాఠశాల నడిపిస్తుమని తెలిపారు.అలాగే విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు రావడం, యూనిఫామ్ వేసుకోవడం ,క్రమశిక్షణ మరియు తల్లిదండ్రుల శ్రద్ధ ఆధారంగా ఉత్తమ తల్లిదండ్రులు అజ్మీర గంగాధర్ నాయక్ ను ఘనంగా శాలువాతో సన్మానం చేశామని తెలిపారు.అనంతరం సన్మాన గ్రహిత అజ్మీర గంగాధర్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో మంచి అర్హతగల, అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులకు మంచి విద్య బోధన అందిస్తున్నారని





తెలిపారు.అనంతరం ఇటీవలే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్ మరియు మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నికైన సుమిత్ర దేవి గారిని అజ్మీర గంగాధర్ నాయక్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బబ్బురి రాజేందర్, యాల కృష్ణవేణి, మంజుల, శ్రావణి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్,విద్యార్థి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన ఉపసర్పంచ్ విజయ్ కుమార్




శంకరపట్నం సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామంలో ప్రతిష్టించిన వివిధ గణేష్ మండపాలను గ్రామ ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్ సందర్శించి, వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కేశవపట్నం గ్రామం సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## కరీంపేటలో ఘనంగా కుంకుమ పూజ

శంకరపట్నం సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : శంకరపట్నం కరీంపేట గ్రామంలోని బీసీ కాలనీలో గణేష్ మందిరం వద్ద కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుడు సంతోష్ చారి వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పూజా సామగ్రితో పాల్గొని స్వామివారికి పూజలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు స్వరూప, అనుష, సౌమ్య, భారతి, లక్ష్మి, రమ, కనకలక్ష్మి, లతో పాటిలు నిర్వహకులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన గొల్లపల్లి ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి,ఎంపిడిఓ రవీందర్

గొల్లపల్లి సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : గొల్లపెల్లి మండల కేంద్రము లో వినాయక నవరాత్రులు ముగుస్తున్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకు నిమజ్జన సమయం లో చెరువు దగ్గర ఎలాంటి ఆటంకాలు రాకుండా ఉండేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ మండపం లో నుండి వినాయకులను తీసినప్పటినుండి చెరువు లో నిమజ్జనం చేసేవరకు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉ ఒడాలని సూచించారు. అదేవిధంగా నిమజ్జన సమయంలో పోలీస్ సిబ్బందికి మరియు అధికారులకు భక్తులు, ప్రజలు సహకరించాలని కోరినారు గొల్లపల్లి ఎస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి . ఎం పి డి ఓ రవీందర్ రావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ప్రజలకు తెలియజేశారు. సిబ్బంది కి జాగ్రత్త లను సూచించారు. ఈ కార్యక్రమం లో గొల్లపల్లి ఎస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి. ఎం పి డి ఓ రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి. ఉప సర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి. గ్రామ సెక్రటరీ రాజు. కారోబార్ మహేష్ గడ్డం గంగాధర్. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో త్రీడి ఆర్ట్ పై విద్యార్థులకు ఉచిత అవగాహన సదస్సు..

మంథని సెప్టెంబర్19 (మనం న్యూస్) మంథని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ సింగారపు శివరామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు త్రీడి ఆర్ట్ పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ త్రీడి ఆర్ట్ చిత్రాలను ప్రత్యక్షంగా గీస్తూ వాటి మెలకువలు దృశ్య భ్రమకు సంబంధించిన అంశాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని త్రీడి ఆర్టుకు సంబంధించిన పలు అంశాలను నేర్చుకున్నారు. పలువురు విద్యార్థులు తాము గీసిన చిత్రాలను ప్రదర్శించారు. త్రీడి ఆర్ట్ ను విద్యార్థులకు పరిచయం చేశారు. విద్యార్థులతో కలిసి చిత్రాలను రూపొందించడం ఎంతో ఆనందంగా ఉందని త్రీడి ఆర్టిస్టు సింగారపు శివరామకృష్ణ తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం ఇలాంటివి ఎంతో ఉ పయోగపడుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,రవీందర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

లక్షెట్టిపేట సెప్టెంబర్ 19 (మనం న్యూస్ )పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన గుర్రాల జయకర్ (40) అనే వ్యక్తి తన ఇంటి సమీపంలోని వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గోపతి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, మృతునికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. అందరికీ పెళ్లిలయ్యాయి. మృతునికి కుటుంబ కలహాలతో ఇటీవల గొడవలు జరగగా మృతుడు తన సోదరులకు ఫోన్ చేసి నాకు ఇంట్లో కుటుంబ కలహాలతో ఎప్పుడు గొడవ జరుగుతుందని, నాకు బతకడం ఇష్టం లేదని ఫోన్ చేసి చెప్పి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మృతుడి సోదరుడు గుర్రాల చంద్రమౌళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## గాంధీనగర్ గణనాధునికి నైవేద్యాలు

లక్షెట్టిపేట సెప్టెంబర్ 9 (మనం న్యూస్) లక్షెట్టిపేట పట్టణంలోని గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపము వద్ద మహిళలు గణనాధునికి 108 నైవేద్యాలు సమర్పించుకున్నారు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గణనాధునికి నైవేద్యాలు చేసే అదృష్టం మాకు కలిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు అందించారు



## బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మంచిర్యాల డీసీపీ

బెల్లంపల్లి, సెప్టెంబర్ 19,(మనం న్యూస్ ) : ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు,పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరు, శాంతిభద్రతల పరిస్థితులను పరిశీలించారు. కేసులకు సంబంధించిన వివరాలను సీసీటీఎన్ఎస్‌లో సకాలంలో నమోదు చేయాలని,కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను డిజిటల్ రూపంలో అప్‌లోడ్ చేయాలని సీఐకి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక,నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,పెండింగ్ కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణ,రోడ్డు భద్రత,ప్రజలతో సత్సంబంధాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



## వినాయక మండపాల వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్ తనిఖీలు

గంగాధర, సెప్టెంబర్ 19, ( మనం న్యూస్ ) : గంగాధర మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం గంగాధర ఎస్ఐ. బి. వంశీ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బాంబ్ డిస్పోజల్ టీమ్‌తో కలిసి వివిధ వినాయక మండపాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులకు భద్రతా చర్యలు, అను మానాస్పద వస్తువుల పట్ల అప్రమత్తత, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి శాంతియుతంగా, సురక్షితంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని ఎస్ఐ సూచించారు.



# చిన్నారుల విద్యాభివృద్ధికి సమాజం తోడ్పాటు అవసరం

గొల్లపల్లి సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : చిన్నారుల విద్యా వికాసానికి, ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా ప్రోత్సాహం అందించాలని లయన్స్ క్లబ్ పిలుపునిచ్చింది. మండల పరిధిలోని భీమ్‌రాజ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం జాతీయ పోషణ మాసం సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. జాతీయ పోషణ మాసోత్సవాల సందర్భంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పోషకాహార విలువలపై అవగాహన కల్పిస్తున్నామని, లయన్స్ క్లబ్ వారు ముందుకు వచ్చి చిన్నారులకు పలకలు అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు.

అనంతరం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ మాట్లాడుతూ.. నేటి చిన్నారులే రేపటి దేశ భవిష్యత్తు అని, ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు పౌష్టికాహారం అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే సేవా కార్యక్రమాల్లో భాగంగా పాఠ్య సామగ్రిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని అంగన్‌వాడీ చిన్నారులు ఆరోగ్యవంతంగా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కావ్య అంగన్‌వాడీ టీచర్ రెవెళ్ల రాజసులోచన,ఆయమ్మ కొలగాని అనిత,లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, పాస్ట్ ప్రెజెంట్




ముస్కు కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి నరహరి, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మ నరేందర్, గ్రామ ప్రముఖులు సింగారం లచ్చయ్య, తన్నీరు పోలయ్య, తక్కల గజేందర్, మల్టీపర్పస్ వర్కర్స్ గంగాధర్,పోషవ్వ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం కాని సమస్యలతో సమీక్ష సమావేశాలు ఎందుకు?

**-అధికారులను నిలదీసిన సర్పంచులు**

చిగురుమామిడి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశం వాడీవేడిగా సాగింది. ప్రజా సమస్యలను పదేపదే ప్రస్తావించినా అధికారులు స్పందించకపోవడంపై సర్పంచులు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కాని ఇలాంటి సమీక్ష సమావేశాలు ఎందుకంటూ అధికారులను నిలదీశారు.ముఖ్యంగా విద్యుత్ శాఖ తీరుపై సర్పంచులు మార్క రాజకుమార్ గౌడ్, కాటం సంపత్ రెడ్డి, జంగా శిరీష రెడ్డి, ఒంటెల కిషన్ రెడ్డి, గునుకుల మధుసూదన్ రెడ్డి, సాంబారి భారతమ్మ, సన్నీళ్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఉల్లంపల్లి సర్పంచ్ అలువాల శంకర్, రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్ తీవ్రంగా స్పందించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేకొండ గ్రామ సమస్యలపై ఆ గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం ఆసుపత్రి భవనం శిథిలావస్థకు




చేరిందని, తక్షణమే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేదని, తక్షణమే బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులు, ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు. అనంతరం అధికారులు స్పందిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం నిత్యం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తోందని, ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ చత్రు నాయక్, ఎంపీడీవో రామ్మోహన్ చారి, తహసిల్దార్ కనకయ్య, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, పలు గ్రామాల సర్పంచులు అకవరం భవాని, చింతపూల నరేందర్, బోయిని రమేష్, పీచు సత్యనారాయణ రెడ్డి, గోగూరి లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు



రాయికల్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : రాయికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉల్లాస్ సంస్థ సభ్యులు గూడూరు లక్ష్మణ్, చింతకింది రాజులు రాయికల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాట్లవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి 9వ తరగతికి చెందిన 5గురు విద్యార్థుల చొప్పున మొత్తం 15 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఉపకారవేతనం అందించనున్నట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, 'నేను చేయగలను' అనే స్ఫూర్తిని కల్పించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, 'యవ్వనం నుంచి విజేత వరకు' పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఈ పాఠశాలల సీనియర్ ఉపాధ్యాయులు గాజంగి రాజేశం, ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

కరీంనగర్ సెప్టెంబర్ 19(మనం బ్యూరో)...సెప్టెంబర్ 27న పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే .. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో తన చాంబర్ లో డీవైఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి, ఈ కార్యక్రమ నోడల్ ఆఫీసర్ తిరుపతి రావు, టూరిజం ఏఈ జీవన్ రెడ్డి తో పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న ఎల్ఎండీ డ్యాం, బస్టాండ్ ఎదుట ఉన్న మ్యూజియంను విద్యార్థులు సందర్శించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మన జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాల చరిత్ర, వాటి ఫోటోలు, క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేసి విద్యార్థులకు వివరించాలన్నారు.



**పర్యాటక ప్రాంతాల హోర్డింగులు ఏర్పాటు చేయాలి**

పర్యాటక ప్రాంతాల వద్ద వద్ద కనీస సౌకర్యాలు కల్పించడం తోపాటు నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద పర్యాటక ప్రాంతాల సమాచారం, ఫోటోలతో కూడిన హోర్డింగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యాటక, చారిత్రక ప్రదేశాలపై విద్యార్థులకు ముందస్తుగా వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని ఆదేశించారు.

# మురికి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన...

హుజురాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని సైదాపూర్ రోడ్డు క్రాస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రూ.15 లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న మురికి కాలువ (డ్రెయినేజీ) నిర్మాణ పనులకు శనివారం మున్సిపల్ పాలకవర్గం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మురికి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుహాసిని మాట్లాడుతూ... మున్సిపల్ పరిధి లోని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా పట్టణంలో ప్రధాన వీధిలో మురుగునీటి సమస్య తలెత్తకుండా ఈ కాలువ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు మున్సిపాలిటీ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కొండ ప్రశాంతి, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, బోరగాల మొగిలి, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లా కమిటీలో నెన్నెలకు కీలక పదవులు



నెన్నెల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా పూర్తి కమిటీని శుక్రవారం ప్రకటించారు. ఈ కమిటీలో నెన్నెల మండలానికి చెందిన పలువురికి కీలక బాధ్యతలు దక్కాయి. నెన్నెల మండలానికి చెందిన అదరపల్లి సతీష్‌ను సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా, కొడిపే మహేందర్‌ను ఐటీ సెల్ జిల్లా కన్వీనర్‌గా నియమించారు. అదేవిధంగా చిదం సాగర్‌ను నెన్నెల మండల ఎస్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి నూతనంగా నియమితులైన వారు కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నెన్నెల మండలానికి చెందిన నాయకులకు జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో కీలక పదవులు దక్కడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## పోషణ్ మాహ్ ప్రోగ్రామ్‌పై అవగాహనా



సారంగాపూర్ సెప్టెంబర్ 19( మనం న్యూస్ ):మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సారంగాపూర్ సెక్టార్లోని అర్పపెల్లి వన్( 1) అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ శైలజ అధ్యక్షతన పోషణ్ మహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మొదట పోషక ప్రతిజ్ఞ ను చేయించిన్నారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ చిన్నా నాటి నుండే చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆకుకూరలను, పండ్లను అలవాటు చేసి పిల్లల ఎదుగుదలకు దోహతపడాలని తల్లులకు అవగాహన కల్పించారు. మన ఇంటి వద్ద ఉండే ప్రదేశాలలో ఆకుకూరలను, కూరగాయలను పండించి పిల్లలకు ఆహారంగా వండి పెట్టాలి అని సూచించారు. 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలామృతం ప్రతి పిల్లవాని ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఆరు నెలలు నిండిన ప్రతి పిల్లవానికి బాలమృతంని ప్రతిరోజు తప్పనిసరిగా తినిపించాలని అని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజు పెట్టే ఆరోగ్య లక్ష్మి మెనూ చార్ట్ గురించి కూడా తల్లులకు వివరించారు. ఈరోజు షెడ్యూల్ ప్రకారం ఆరోగ్యవంతమైన బిడ్డ, తల్లిదండ్రుల తోటి లోప పోషణతో ఉన్న బిడ్డ తల్లి తో, పిల్లల యొక్క పోషణ స్థాయి గురించి తల్లులతో మాట్లాడించడం జరిగింది అని . ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు సంధ్య, కవిత, ఆశాలు, అంగన్వాడి టీచర్లు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కుటుంబానికి అండగా ఉంటాం

వెల్గటూర్, సెప్టెంబర్ 19(మనం న్యూస్):ఆర్థిక సమస్య లతో ఆత్మహత్య చేసుకున్న ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింహాచలం జగన్ కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. శనివారం మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, పార్టీ నాయకులతో కలిసి వారి స్వగృహంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉ oటుందని భరోసానిచ్చారు. వారి వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు కల్వాల గంగాధర్ రావు,మహ్మద్ రియాజ్, చుంచు మల్లేశం, పడిదం వెంకటేష్, రామగిరి మల్లేష్, దుర్గం కృష్ణ, అరెల్లి బాబా రాజు, భూసారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో మూడు అంశాలకు ఏకగ్రీవ ఆమోదం...



జమ్మికుంట, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సద్దుల బతుకమ్మ, చిన్న బతుకమ్మ మరియు పెద్ద బతుకమ్మ వేడుకల నిర్వహణకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేపట్టేందుకు రూ. 25 లక్షల పరిపాలనా, ఆర్థిక అనుమతితో పాటు గాంధీ జయంతి సందర్భంగా రంగులు వేయడం, పూల అలంకరణ తదితర కార్యక్రమాల కోసం సుమారు రూ. 10,000 వ్యయానికి ఆమోదం, సానిటేషన్ విభాగం అవసరాల కోసం బ్లీచింగ్ పౌడర్, మలాథియన్ ఆయిల్, గడ్డి మందు కొనుగోలుకు సుమారు రూ. 2,85,000 వ్యయానికి ఆమోదం కోసం కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యాలయ సిబ్బంది కొలుగురి సురేష్ జూనియర్ అసిస్టెంట్ ఈ నెల 10న మృతిచెందగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఒక నిమిషం కౌన్సిల్ సభ్యులు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, వైస్ చైర్మన్ మహ్మద్ ముంతాజ్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు, మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, టీపీఎస్ వి. రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ భాస్కర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



కొడిమ్యాల,సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జగిత్యాల జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు , కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున ఉదయం 10 గంటలకు కొడిమ్యాల మండల కేంద్రంలోని కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన అండర్ 14, అండర్ 17 బాలబాలికల కోకో,కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అన్ని రంగాలలో రాణించేందుకు ఉపాధ్యాయులు ఇచ్చే శిక్షణ ఉ పయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన కొడిమ్యాల మండలంలో పనిచేస్తున్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయులను అభినందించారు. కొడిమ్యాల క్రీడల్లో ఎంతో ఘన చరిత్ర కలిగి ఉందని , దాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. కొడిమ్యాల మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందాలంటే క్రీడలు తప్పనిసరి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కొడిమ్యాల మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య కార్యదర్శి నివేదిక సమర్పించారు. ఆయా పాఠశాలలకు సంబంధించి సుమారు 200 మంది క్రీడాకారులు కోకో, కబడ్డీ క్రీడాంశాల్లో పాల్గొన్నట్టు ఆయన చెప్పారు. క్రీడలు ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు కురిసిన వర్షం వల్ల వాయిదా వేయబడ్డాయని ,సోమవారం తిరిగి నిర్వహించబడతాయని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా రేపు 20వ తేదీ ఆదివారం రోజున నిర్వహించబోయే అండర్ 14, అండర్ 17 బాలబాలికల వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు యధావిధిగా కొనసాగుతాయని రాజమల్లయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఉప సర్పంచ్ గుర్రంనర్సయ్య, సీనియర్ క్రీడాకారులు కాపర్తి లక్ష్మణ్, అనిల్,జిల్లా మాజీ ఎస్జీఎఫ్ కార్యదర్శి లక్ష్మీ రామ్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య, శివకృష్ణ, అనుపమ్ రెడ్డి,గంగాజల, అఖిల, హేమ, ప్రదీప్,పీఈటీయూ మండల కార్యదర్శి రాజు, భాస్కర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడ్డీ మదర్స్ పై అవగాహన కార్యక్రమం



రాయికల్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : పోషణ మహోత్సవాల్లో భాగంగా శనివారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో 'బడ్డీ మదర్స్--తక్కువ బరువు పిల్లలు' అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా శిశు సంక్షేమ శాఖ, వయోవృద్ధులు, వికలాంగుల శాఖ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో, మున్సిపల్ వైస్ చైర్మన్ తురుగా సౌజన్య శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సౌజన్య శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, పల్లీలు, నువ్వులు, చిరుధాన్యాలు, అయోడిన్ ఉప్పు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. తక్కువ బరువుతో ఉన్న పిల్లలకు బాలామృతం ప్లస్ అందించడం ద్వారా వారి ఎదుగుదలకు తోడ్పడవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఒకపూట సంపూర్ణ భోజనాన్ని పిల్లలు తప్పనిసరిగా తీసుకునేలా తల్లులు శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణులు తక్కువ మోతాదులో ఎక్కువసార్లు పోషకాహారం తీసుకోవడంతో పాటు తగిన విశ్రాంతి, వైద్యుల సూచనల మేరకు వ్యాయామం చేయాలని తెలిపారు. అనంతరం లబ్ధిదారుల తల్లులకు క్విజ్ నిర్వహించి విజేతలను సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, బత్తిని మహేశ్వరి, సీడీపీఓ జయప్రద, జిల్లా కోఆర్డినేటర్ మధుకుమార్, సూపర్‌వైజర్లు పద్మావతి, రాధ, అనూహ్య, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పంట ఆరబోస్తే రూ. 15,000 జరిమానా

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 (మనం న్యూస్):ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో రహదారుల భద్రత మరియు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు కీలక నిర్ణయం తీసుకున్నారు. రహదారులు–భవనాలు ప్రధాన రహదారిపై రైతులు మక్కజొన్న (మక్కలు), వడ్లు, సోయా లేదా ఇతర ఏ విధమైన పంట ఉత్పత్తులను ఆరబోయడం, అలాగే రహదారికి ఇరువైపులా నెట్లు కట్టి రాకపోకలకు ఆటంకం కలిగించడాన్ని పూర్తిగా నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రూ. 15,000 తీవ్ర జరిమానా: నిబంధనలను ఉల్లంఘించి రోడ్లపై పంటలు ఆరబోసే వారిపై 15,000 (పదిహేను వేల రూపాయలు)జరిమానా విధించబడుతుంది.



భద్రతే ప్రాధాన్యం: రోడ్డుపై ధాన్యం ఆరబోయడం వల్ల తరుచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండటంతో, ప్రయాణికుల మరియు గ్రామీణుల రక్షణ దృష్ట్యా గ్రామ పాలకవర్గం, సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు ఈ కఠిన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ నిబంధనను గ్రామంలోని రైతులందరూ గమనించి, సహకరించాలని మరియు రహదారులపై పంటలు ఆరబోయకుండా సహకరించాలని గ్రామ పంచాయతీ కోరింది.

# గణేషుని ఆశీస్సులతో విద్యార్థులు విజయం సాధించాలి

మంథని సెప్టెంబర్19 (మనం న్యూస్) : గణేశుని ఆశీస్సులతో విద్యార్థులు విజయం సాధించాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో కొలువుదీరిన గణేశుని నిమజ్జన కార్యక్రమం ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా ప్రదీప్ రెడ్డి వైభవంగా పూజలు చేసి, విద్యార్థుల సమక్షంలో నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ని ఆశీస్సులతో ప్రతి విద్యార్థి తమ జీవితంలో విజయం సాధించాలని పేర్కొన్నారు. ఏకాగ్రత,పట్టుదలకు, ఆత్మవిశ్వాసానికి విఘ్నేశ్వరుడు ప్రతీక అని ఆయన తెలిపారు. విద్యార్థుల ప్రతి కార్యక్రమంలో కష్టాలు తొలగిపోయి, వారిని విజయపథంలో నడిపించేలా గణేష్ ని ఆశీర్వాదం ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మన ఊరు పరిశుభ్రత మన బాధ్యత

సిరిసిల్ల సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి) : సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శనివారం మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి,వైస్ చైర్మన్ దార్ల సందీప్, అధికారులు, కౌన్సిలర్లు లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీసేవ (పరిశుభ్రతయే సేవ) అనే ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించబడుతుంది, అన్నారు. ప్రజలందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేస్తూ పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా పరిశుభ్రతను పాటించాలని ఆమె కోరారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే భావనను బలోపితం చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అదేవిధంగా రాబోయే వినాయక నిమజ్జనం పురస్కరించుకొని వినాయక మండపం నిర్వాహకులు భక్తులు ప్రజలు సహజ మైన పువ్వులను రంగులను మాత్రమే వాడాలని ఎట్టి పరిస్థితుల్లో పర్యావరణానికి హాని చేసే పాస్టిక్ పువ్వులను కెమికల్ రంగులను ఉపయోగించరాదని అదేవిధంగా వినాయక కి ప్రతిరోజు చేస్తున్న పూజ కార్యక్రమాల్లో భాగంగా వినియోగించిన పువ్వులను ఇతర వస్తువులను నీటిలో పడవేయకుండ సంబంధిత మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. మన ఊరిని మనం పరిశుభ్రంగా ఉంచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, విప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్ సభ్యులు బూర బాలు , ఎర్రం వెంకట్రాజ్యం , మొగిలి నాగరాజు , కూర భాగ్యలక్ష్మి దేవరాజ్ , ఎలుక వెంకటేశం , ఆడెపు చంద్రకళ ప్రభాకర్ , అడిచెర్ల రూప సాయి కృష్ణ , పాషికంటి రమ్య సత్యనారాయణ , బత్తుల రమేష్ ,కోఆప్షన్ సభ్యులు నంది శంకర్ , మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..




# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

మందమర్రి, సెప్టెంబర్ 19:(మనం న్యూస్) ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఐక్య సంఘం గౌరవాధ్యక్షులు సంకె రవి, కార్యదర్శి దూలం శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. శనివారం మందమర్రిలో వారు మాట్లాడుతూ అధికారుల కారణంగా టెండర్ ప్రక్రియలో సమస్యలు ఏర్పడితే కొత్త టెండర్ పిలిచి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ దాదాపు నెల రోజులపాటు కార్మికులు పోరాట చేశారన్నారు. కార్మిక శాఖ మంత్రి చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించి జి యం తో మాట్లాడి కొత్త టెండర్లు పిలిచి, 213 మంది కార్మికులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని కోరారు. జి యం కూడా కార్మికులందరిని విధుల్లోకి తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. అయితే కొత్త టెండర్లు వచ్చిన అనంతరం ఇచ్చిన హామీని అమలు చేయకుండా సుమారు 70 మంది గార్డులను ఇప్పటివరకు విధుల్లోకి తీసుకోకపోవడం పై వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మందమర్రి డివిజన్ లో ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ విభాగంలో 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న సుమారు 70 మంది సెక్యూరిటీ గార్డులను తిరిగి విధుల్లోకి వెంటనే తీసుకోవాలన్నారు. టెండర్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సుమారు 50 మంది కార్మికులను విదుల్లోకి తీసుకోకుండా గత నాలుగు నెలలుగా కార్యాలయ చుట్టూ తిప్పుకుంటున్నారని ఆరోపించారు. మరో 19 కార్మికులను గత టెండర్లలో జరిగిన చిన్న చిన్న పొరపాటులను సాకుగా చూపెడుతూ విధుల నుంచి తొలగించారని వారు తెలిపారు. మొత్తంగా 70 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఉపాధిని కోల్పోయి, కుటుంబాలతో సహా రోడ్డున పడి అనేక ఇబ్బందులకు గురవుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం గత రెండు నెలలుగా జిఎం కార్యాలయం, ఏరియా సెక్యూరిటీ అధికారి కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ స్పష్టమైన హామీ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. గత 12 సంవత్సరాలుగా ఇదే ఉపాధిని నమ్ముకొని కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికులను విధుల నుంచి తొలగించడం సమంజసం కాదని పేర్కొన్నారు. కార్మిక శాఖ మంత్రి చెన్నూరు ఎమ్మెల్యే స్థానిక యువత ఉపాధి సమస్యలపై సింగరేణి అధికారులతో మాట్లాడి సుమారు 70 మంది కార్మికుల కుటుంబాలను రోడ్డున పడకుండా తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తొలగించిన 70 మంది ప్రైవేట్ సెక్యూరిటీ కార్డులను విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలను సమీకరించి "చలో జి యం కార్యాలయం" కార్యక్రమం చేపడతామని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఐక్య సంఘం నాయకులు హెచ్చరించారు.



# అధ్యాపకులు ధోనె తిరుపతికి డాక్టరేట్

కోరుట్ల సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : కోరుట్ల మండలం సంగెం గ్రామానికి చెందిన అధ్యాపకుడు ధోని తిరుపతికి రాజస్థాన్ యూనివర్సిటీ నుండి పీహెచ్డీ డాక్టరేట్ లభించింది. నిర్మల్ జిల్లా ఉట్నూరు మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ధోని తిరుపతి లోగడ స్థూల ఆర్థిక విధానం,ఆర్థిక స్థిరత్వం "ద్రవ్య,కోశ విధానాల పరిశీలన "అనే అంశాలపై పరిశోధన చేయగా రాజస్థాన్ యూనివర్సిటీ నుండి అధ్యాపకులు తిరుపతి పీహెచ్డీ అందుకోగా స్థానికులు తిరుపతిని అభినందించారు.



# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వెలిచాల దంపతులు

కరీంనగర్ సెప్టెంబర్ 19 (మనం బ్యూరో)....భక్తి శ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని.. ప్రజల సుఖసంతోషాలను కాంక్షిస్తూ వెలిచాల రాజేందర్‌రావు, రేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం సందర్శించిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అర్చకులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వెలిచాల దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు స్వయంగా ప్రసాదం పంపిణీ చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో కరీంనగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు రాజేందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైజింగ్ సన్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల సత్కరణ

పెద్దపల్లి: సెప్టెంబర్: 19: మనం న్యూస్ : పెద్దపల్లి పట్టణంలోని స్థానిక రైజింగ్ సన్ పాఠశాలలోలిశనివారం రోజున ఘనంగా నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సత్కరణ కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విశిష్ట సేవలందిస్తున్న హిందీ అధ్యాపకురాలు శ్రీమతి లలిత, లిఆంగ్ల ఉపాధ్యాయురాలు శ్రీమతి హుమేరాలిలను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి మొమెంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే ప్రతి ఏడాది రైజింగ్ సన్ పాఠశాల నుంచి జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దుతూ పాఠశాలకు విశేష కీర్తి తీసుకొస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి కూడా ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర స్థాయి వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులకు సీ.ఐ. ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు (Certificates of Appreciation) ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీ.ఐ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, ఓటీపీ మోసాలు, పోక్సో (గూజూూ) చట్టం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, అనుమానాస్పద సంఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సయిూద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీమ్ ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లు ప్రారంభం

కరీంనగర్, సెప్టెంబర్ 19(మనం బ్యూరో)...నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంతో పాటు నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ఔట్‌పోస్ట్ బూత్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# వాట్సాప్‌లో మహిళా సర్పంచ్‌ను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు...

చిగురుమామిడి,సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మహిళా సర్పంచ్‌ను వాట్సాప్ ద్వారా వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కత్తుల రమేష్ అనే వ్యక్తి సర్పంచ్‌కు వాట్సాప్ ద్వారా అత్యంత అవమానకరమైన మెసేజ్‌లు, ఆడియో రికార్డింగులు పంపడమే కాకుండా,ఆమె వ్యక్తిగత జీవితంపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ బెదిరింపులకు గురిచేశారని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీనిపై బాధితురాలు పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చిగురుమామిడి పోలీసులు కత్తుల రమేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రమేష్ పంపిన వాట్సాప్ మెసేజ్‌లు,ఆడియో రికార్డింగులతో కూడిన ఎలక్ట్రానిక్ ఆధారాలను పోలీసులు ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. పూర్తి ఆధారాల సేకరించిన అనంతరం రమేష్ పై చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై వివరించారు.

# కలెక్టరేట్‌లో గణనాథుడికి ఘన పూజలు



కరీంనగర్ , సెప్టెంబర్ 19(మనం బ్యూరో)...విఘ్నాలు తొలగించి జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ కరీంనగర్ కలెక్టరేట్‌లో కొలువుదీరిన గణనాథుడికి జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణేశుడికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి స్వయంగా భోజనం వడ్డించి వారితో ఆత్మీయంగా మెలిగారు. జిల్లా కలెక్టర్ స్వయంగా సిబ్బందికి భోజనం వడ్డించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విధి నిర్వహణలో అధికారులు, సిబ్బందితో కలిసి పనిచేస్తున్న కలెక్టర్.. గణేష్ ఉత్సవాల సందర్భంగా వారితో కలిసి అన్నదానంలో పాల్గొని ఆత్మీయతను చాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, డి. శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్వో స్వామి, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



బెల్లంపల్లి, సెప్టెంబర్ 19,(మనం న్యూస్ ) : రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ హనోక్, బెల్లంపల్లి పట్టణ పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా అనంతుల రమేష్ నియామకం



కరీంనగర్ సెప్టెంబర్ 19 (మనం బ్యూరో)..కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా అనంతుల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నగరంలోని క్యాంప్ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన డిసిసి అధ్యక్షునితోపాటు కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన జిల్లా మంత్రులకు, ముఖ్య నేతలకు, ప్రజా ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.

# టీచర్స్ కాలనీలోని వినాయకుడి వద్ద ఘనంగా కుంకుమార్చన

మెట్ పల్లి సెప్టెంబర్ 19( మనం న్యూస్ ) వినాయక నవరాత్రి ఉ త్సవాల సందర్భంగా. పట్టణం లోని టీచర్స్ కాలనీ, నూతన ప బ్లిక్ పార్కు లో. శ్రీ సిద్ది వినాయక మండలి ఆధ్వర్యంలో. ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శ నివారం కుంకుమ పూజ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలో పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీచర్స్ కాలనీ సిద్ది వినాయక మండలి సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.



# ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్ 19:(మనం న్యూస్ : వరి సాగులో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించేలా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం పెద్దపల్లి రంగంపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వరి వరహాలు' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిలిశీష ఖఱఅ =ముజూ చీ+ూలి సంస్థ ఆధ్వర్యంలో వరి సాగులో నీటిని సమర్థవంతంగా వినియోగించిన రైతులకు ఎకరాకు రూ. 500 చొప్పున ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఎంతో ముఖ్యమని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. అదే పాత పంటలు, పాత సాగు విధానాలను కొనసాగించడం ద్వారా ఆశించిన ఫలితాలు సాధించలేమని, ఆధునిక సాంకేతికతను వినియోగించి తక్కువ వనరులతో అధిక దిగుబడులు సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధిక పరిమాణంలో ఉత్పత్తితో పాటు అత్యుత్తమ నాణ్యతను సాధించి ప్రపంచ మార్కెట్‌తో పోటీ పడే స్థాయికి మన వ్యవసాయ ఉత్పత్తులు చేరుకోవాలని అన్నారు. ఇందుకోసం శాస్త్రీయ పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నీటి సమర్థ వినియోగం వంటి అంశాలపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

కరీంనగర్ ప్రాంతంలో సుమారు 60 వేల ఎకరాల్లో రైతులను సాంప్రదాయ వరి సాగు విధానాల నుంచి ఆధునిక సాంకేతిక పద్ధతుల వైపు మళ్లించడంలో ాశీష ఖఱఅ =ముజూ చీ+ూ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన కలెక్టర్ పేర్కొన్నారు. రైతులను ఎన్నో సంవత్సరాలుగా అనుసరిస్తున్న పాత సాగు పద్ధతుల నుంచి కొత్త విధానాలకు మళ్లించడం అంత సులభమైన విషయం కాదని, ఈ స్థాయిలో మార్పు తీసుకురావడం గొప్ప విజయమని తెలిపారు. వరి సాగులో నీటిని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా నీటి వృథాను అరికట్టడంతో పాటు పంటకు అవసరమైన సమయంలో తగిన మోతాదులో నీటిని అందించి మెరుగైన దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి రైతు నీటి సమర్థ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శాస్త్రీయ సాగు విధానాలను పాటించడం ద్వారా పంట దిగుబడులను పెంచడంతో పాటు చీడపీడల సమస్యలను కూడా నియంత్రించవచ్చని తెలిపారు. ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి విజయవంతమైన రైతులు తమ అనుభవాలను చుట్టుపక్కల రైతులతో పంచుకోవాలని కోరారు. ఒక రైతు సాధించిన విజయం మరెందరో రైతులకు స్ఫూర్తిగా నిలవాలని, విజయవంతమైన సాగు విధానాలను విస్తృతంగా ప్రచారం చేసి ఇతర రైతులు కూడా వాటిని అనుసరించేలా చూడాలని సూచించారు. రైతులకు ఆధునిక సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన కల్పిస్తూ, నీటి పొదుపు, శాస్త్రీయ సాగు, అధిక దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తుల సాధన దిశగా వ్యవసాయ శాఖ, సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ాశీష ఖఱఅ =ముజూ చీ+ూ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

పెద్దపల్లి, సెప్టెంబర్ 19: మనం న్యూస్ : పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు.

శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మిషన్ బాల సురక్ష--శిక్షా, న్యాయ 2026లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు పిల్లల హక్కులపై వన్ డే సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (పోక్సో) కె. స్వప్న రాణి, డీసీపీ రాంరెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా అవగాహన ఒప్పందం (మీూఖ) కుదుర్చుకున్నాయని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రుల కంటే ఎక్కువ సమయం పాఠశాలల్లో ఉపాధ్యాయులతో గడుపుతారని, కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులతో పంచుకోలేని సమస్యలను కూడా ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు.

**పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి**

పిల్లలకు చదువుతో పాటు మంచి నడవడిక, రక్షణ, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముఖ్య బాధ్యత అని జిల్లా జడ్జి తెలిపారు. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం (ూూజుూ ూాబ్) గురించి, బాలురు, బాలికలకు లభించే చట్టపరమైన రక్షణలు, న్యాయపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, విద్యార్థుల స్నేహితుల వలయాన్ని కూడా గమనించాలని సూచించారు. పిల్లలతో శరీర మార్పులు, లైంగిక అంశాలు, మంచి స్పర్శ--చెడు స్పర్శ (+శీశీ ్శీబఎష్ట--దీూ ్శీబఎష్ట) వంటి అంశాలపై తల్లిదండ్రులు ఇంటి నుంచే చర్చించి, వారికి అవసరమైన భద్రతా సూత్రాలను నేర్పించాలని తెలిపారు.




**మాదకద్రవ్యాల నివారణపై అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ రాంరెడ్డి**

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని డీసీపీ రాంరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.

ప్రస్తుత కాలంలో 6, 7, 8వ తరగతుల విద్యార్థుల్లో కూడా కొన్ని రకాల వ్యసనాల ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన సంకేతాలు, అనుమానాలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు 112 నంబర్‌కు సమాచారం అందించి అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.

**"జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్" పోస్టర్ ఆవిష్కరణ**

అనంతరం సాధన సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన "జీబర =అస్త్రస్టం టశీతీ జప్త్రఱశ్రీతీవఅ" పోస్టర్‌ను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచల ఆవిష్కరించారు. బాలల హక్కులు, వారి రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్‌చార్జి) వి. హనుమంతు, గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జితేందర్, లీగల్ కం ప్రొవిషన్ ఆఫీసర్ రజిత, న్యాయ, పోలీస్, విద్యాశాఖ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు



పెద్దపల్లి సెప్టెంబర్ 19 మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా పట్టణంలోనిమండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యుల తో సమన్వయ సమావేశం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో, ఉత్సాహ కమిటీ సభ్యులతో, అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పోలీస్ అధికారులు, తహసీల్దార్ (వీ=ూ), మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ ఏఈఈ, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రజలు, భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుల సూచనలు మరియు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు నిమజ్జన శోభాయాత్ర సమయంలో క్రమశిక్షణ పాటించాలని, నిర్ణయించిన మార్గాలు మరియు నిబంధనలకు అనుగుణంగా శోభాయాత్ర నిర్వహించాలని సూచించారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

**మినీ ట్యాంక్ బండ్ నిమజ్జన ప్రాంతం పరిశీలన**

సమావేశం అనంతరం డీసీపీ బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు మినీ ట్యాంక్ బండ్ నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు ప్రమాదవశాత్తు నీటిలోకి వెళ్లకుండా అవసరమైన బారికేడింగ్, లైటింగ్, పోలీస్ బందోబస్తు, రాకపోకల నియంత్రణ, విద్యుత్ భద్రత వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా రక్షణ చర్యలు, అవసరమైన సిబ్బంది మరియు ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, వాహనాల రాకపోకలు, అత్యవసర వాహనాలకు మార్గం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు నిర్ణయించారు. నిమజ్జన ప్రాంతంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**-ఈ నెల 27న రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో వేడుకలు**



రాయికల్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న రాయికల్ మండలంలోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రతి ఏటా సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, పర్యాటక రంగ ప్రాధాన్యత, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి, సుస్థిర అభివృద్ధిలో దాని పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ఉద్దేశ్యమని పేర్కొన్నారు. 2026 సంవత్సరానికి "డిజిటల్ అజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" అనే థీమ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను ప్రజలకు పరిచయం చేస్తూ, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 9న రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన వర్చువల్ సమావేశంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ నిర్వహణపై చర్చించామని, అందులో భాగంగా జగిత్యాల జిల్లాలోని వేడుకలను రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో నిర్వహించాలని నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

హాజీపూర్ సెప్టెంబర్ 19,(మనం న్యూస్):గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో హాజీపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించి ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రతి గణేష్ మండపం నిర్వాహకులు పోలీసుల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శోభాయాత్రలో అధిక శబ్దంతో కూడిన డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు, పాటలు పాడటం వంటి చర్యలకు తావివ్వకూడదన్నారు. నిమజ్జనం రోజున పోలీసులు, నిర్వాహకులు, ప్రజలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు.శోభాయాత్ర, నిమజ్జనం సమయంలో యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా సంయమనం పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమావేశంలో ఏఎస్సైలు చాంద్ పాషా, పెద్ది రెడ్డి, పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పరిశోధనా ప్రతిపాదనలు, సమగ్ర ఫలితాల సమర్పణపై సదస్సు



కరీంనగర్ రూరల్ సెప్టెంబర్ 19 ( మనం న్యూస్)...శాతవాహన విశ్వవిద్యాలయంలోని అంతర్గత నాణ్యత హామీ విభాగం (ఐక్యూఏసి) ఆధ్వర్యంలో "100 రోజుల ప్రత్యేక కార్యాచరణ" భాగంలో "పరిశోధనా ఫలితాల సమర్పణ, ప్రభావవంతమైన పరిశోధనా ప్రతిపాదనల రచన" అనే అంశంపై ప్రత్యేక నిపుణుల ప్రసంగ కార్యక్రమం విశ్వవిద్యాలయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది. మొట్టమొదటిసారిగా విశ్వవిద్యాలయాన్ని పరిశోధనలలో ముందుకు తీసుకువెళ్లడం కోసం, విశ్వవిద్యాలయం తరపున వివిధ కళాశాల అధ్యాపకులు తమ యొక్క ప్రాజెక్టులను వివిధ సంస్థలకు సంబంధించి ప్రణాళికలు చేపట్టడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపెల్లి ముఖ్య వక్తగా,కీలక ఉపన్యాసకులుగాలి హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు డాక్టర్ వి. శ్రీరంగ ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు. పరిశోధనపై విస్తృతమైన అనుభవం కలిగి ప్రఖ్యాత దేశాలైన జపాన్ చైనా స్లోవేనియా, ఆస్ట్రేలియా మొదలైన దేశాలలోని విశ్వవిద్యాలయాలతో కలిసి పరిశోధన చేసిన ఆచార్య సతీష్ కుమార్ దిశానిర్దేశం చేస్తూ నాణ్యమైన పరిశోధనా ప్రతిపాదనను రూపొందించడానికి అనుసరించాల్సిన వివిధ కీలక దశలను లోతుగా వివరించారు:

విషయ ఎంపిక: సమాజానికి, సైన్స్‌కు ఉపయోగపడే సవాలుతో కూడిన నూతన విషయాలను ఎంచుకోవాలని సూచించారు.

ప్రాజెక్టు డిజైన్

: ప్రాజెక్టును స్పష్టమైన ప్రణాళికతో ఎలా రూపకల్పన చేయాలో వివరించారు.

సాహిత్య సమీక్ష: ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలపై సమగ్ర అవగాహన కలిగి ఉండటం వల్ల పరిశోధనలోని లోటుపాట్లను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు.

లక్ష్యాలు: పరిశోధనా లక్ష్యాలు అత్యంత స్పష్టంగా, కొలవదగినవిగా ఉండాలని స్పష్టం చేశారు.

కార్యచరణ విధానం : సరైన పరిశోధనా పద్ధతులు, డాటా సేకరణ, విశ్లేషణ విధానాలను అనుసరించడం వల్ల పరిశోధన ప్రామాణికత పెరుగుతుందని, పరిశోధన ద్వారా వచ్చే ఫలితాలు సమాజానికి లేదా విద్యా రంగానికి ఉపయోగపడేలా ఉండాలని కార్యక్రమాన్ని రెండు భాగాలుగా చేసి చాలా వివరంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు పాల్గొనగా డాక్టర్ డి. హరికాంత్ విసి– ఓఎస్డి, ఆచార్య జాఫర్ (డీన్, సీడీసీ), డాక్టర్ ఎస్. రమాకాంత్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య కె. పద్మావతి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ సురేష్ కుమార్ పరీక్షల నియంత్రణాధికారి,ఆచార్య జయంతి, ఆచార్య నమ్రత, డాక్టర్ మనోహర్,విశ్వవిద్యాలయ అధ్యాపకులతో పాటు విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, వివిధ కళాశాలల విషయ నిపుణులు, పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకొనగా అభిప్రాయ ప్రతిస్పందన, సమీక్షలు,సర్టిఫికెట్ పంపిణీతో కార్యక్రమం ముగిసింది.

## శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి 108 ప్రసాదాల నివేదన



కోరుట్ల సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శ్రీరాం యూత్ ఆధ్వర్యంలో గణేశునికి శనివారం రోజున ఉండ్రాళ్ళు, కుడుములు, లడ్డూలు,పాయసం, పులిహోర తో సహా సంప్రదాయ వంటకాలు 108 రకాల పిండి వంటలు, స్వీట్ల తో మహా నైవేద్యం సమర్పించారు. సాయంత్రం వేళ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశ్ మండపం ఆవరణలో మహిళలు,భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామీ వారిని మొక్కుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మంచి వర్షాలు కురిసి పాడి పంటల తో దేశం మంచిగా ఉండాలని కోరారు.

## అన్ని దానాల్లో కన్న అన్నదానం గొప్పది



రామడుగు సెప్టెంబర్ 19(మనం న్యూస్)..వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామడుగు గ్రామంలో మాల సంఘం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏర్పాటు చేసిన ఈ అన్నదానానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా రామడుగు తాసిల్దార్ దాసరి రాజ మల్లయ్య, ఎస్.ఐ రాజు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని కృపతో ఏటా ఈ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేవలం పూజలు, భజనలకే పరిమితం కాకుండా, 'అన్నదానం మహాదానం' అనే సంకల్పంతో ప్రతి ఒక్కరికీ స్వామివారి ప్రసాదాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. , ఉత్సవ కమిటీ సభ్యులు.స్వచ్ఛంద సేవకులు పూర్తి సహకారాన్ని అందించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన వేదిక వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు స్వయంగా వడ్డించి, క్రమశిక్షణతో ప్రసాద వితరణ సాగేలా పర్యవేక్షించారు. అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు భక్తులకు, సహకరించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మొయిజ్, 14వ వార్డ్ మెంబర్ సిరికొండ పల్లవి సాయి, ఉత్సవ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.


## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

కోరుట్ల సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రత్యేక అధికారి శ్రీ ఎల్. దివాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ శాఖల ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వొదెల రామకృష్ణ, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఆయా గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, విద్యాశాఖ, ×జణా, విద్యుత్ శాఖ, ఇంజనీరింగ్, మిషన్ భగీరథ గ్రిడ్, ఉపాధి హామీ మరియు పంచాయతీరాజ్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ తో పాటు పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, పనుల పురోగతిపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ప్రతి శాఖ పరిధిలో చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి సూచించారు.



## సిపిజిఈటి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ హెల్ప్ డెస్క్

**-గజ్జెల శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి..**




కరీంనగర్ సెప్టెంబర్ 19 (మనం న్యూస్)...భారత విద్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిజిఈటిటి విద్యార్థుల కోసం ఎస్.ఆర్ ఆర్ డిగ్రీ ఒ పీజీ కళాశాలలో హెల్ప్ డెస్క్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ సిపి జి ఈటీ ద్వారా పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులకు అడ్మిషన్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, వివిధ కోర్సులు, కౌన్సెలింగ్, వెబ్ ఆప్షన్లు, సీటు అలాట్‌మెంట్ తదితర అంశాలపై విద్యార్థులకు సూచనలు అందించడం జరిగింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు అడ్మిషన్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారికి అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు, ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియలో ఎదురయ్యే టెక్నికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సహకరించడం జరుగుతుంది.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు అడ్మిషన్ ప్రక్రియపై అవగాహన తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, వారికి ప్రత్యేకంగా సహకరిస్తూ, అడ్మిషన్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా వివరించడం జరుగుతుంది. అలాగే విద్యార్థులు చివరి తేదీలను మిస్ కాకుండా కౌన్సెలింగ్ మరియు అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన తేదీలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. విద్యార్థులకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఎదురైతే హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని తెలిపారు.ఉన్నత విద్య ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పీజీ విద్యాసంస్థల్లో అవసరమైన మౌలిక వసతులు, సీట్లు పెంచాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేస్తుంది. విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేయడంతో పాటు, పై చదువులకు వెళ్తున్న విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందని గజ్జెల శ్రీకాంత్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు బోగేష్, ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, సన్నీ, కృప, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపల్లి, ఆవడంలో అదనపు కలెక్టర్ పర్యటన



నెన్నెల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): మండలంలోని కృష్ణపల్లి, ఆవడం గ్రామాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సహాయ ఎన్నికల అధికారి, బెల్లంపల్లి ఎన్నికల నమోదు అధికారి పి. చంద్రయ్య పర్యటించారు. కృష్ణపల్లి గ్రామపంచాయతీలో ఓటర్ల జాబితాను పరిశీలించడంతో పాటు గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కృష్ణపల్లిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్ ఓటర్ల జాబితాలో నమోదైన వివరాలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఆవడం గ్రామంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అదనపు కలెక్టర్ ఆరా తీశారు. ఓటర్ల వివరాల పరిశీలన, సవరణ ప్రక్రియకు సంబంధించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల పరిసరాలు, మౌలిక వసతులను పరిశీలించారు.పాఠశాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్వో శ్రీనివాస్, ఆర్ఐ సులోచన, కృష్ణపల్లి గ్రామ సర్పంచ్ కొండగుర్ల గంగారం, మాజీ సర్పంచ్ సంధ్య మహేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనిగంటి మధుకర్‌రెడ్డి, వార్డు సభ్యులు దేవాజి, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం




రాయికల్, సెప్టెంబర్ 19(మనం న్యూస్) : ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన పెనుగొండ గాయత్రి, సాంబార్ మణికంఠలను రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వాసం ప్రసాద్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు కష్టపడి ఉన్నత విద్యలో రాణించడం అభినందనీయమని అన్నారు. ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించడం విద్యార్థుల పట్టుదల, కృషికి నిదర్శనమని, భవిష్యత్తులో మంచి వైద్యులుగా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ కనపర్తి శ్రీనివాస్ ట్రెజరర్, మురళి గౌడ్, బత్తిని భూమయ్య, మ్యకల రమేష్, మచ్చ శేఖర్, ఆడెపు రాంప్రసాద్, సామల సత్యనారాయణ, వాసం స్వామి, కౌన్సిలర్ పల్లికొండ సాంబారు శ్రీనివాస్ గంగాధర్, సంకోజి అశోక్, పులి రమేష్ పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



రామగిరి,సెప్టెంబర్ 19(మనం న్యూస్): : ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల పై చర్యలు తీసుకుంటున్నామని మంథని సీఐ బి.స్వామి తెలిపారు. శనివారం రామగిరి మండలం నవాబుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా 70 ద్విచక్ర వాహనాలు, ఒక టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. వీటిలో 13 వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో పాటు నంబర్ ప్లేట్లు లేనట్లు గుర్తించి చర్యలు చేపట్టారు. సీఐ బి.స్వామి మాట్లాడుతూ ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగా గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు కలిగి ఉండాలని, నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. గ్రామాల్లో ప్రజల భద్రత కోసం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. సైబర్ క్రైమ్ పోక్సో చట్టం డ్రగ్స్ దుర్వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామగిరి, ముత్తారం, మంథని ఎస్సైలు తాడవేని శ్రీనివాస్,రవికుమార్, సందీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగ సంఘం భూమికి నష్టపరిహారం కల్పించాలని వినతి



రామగిరి,సెప్టెంబర్ 19(మనం న్యూస్): రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను రత్నాపూర్ మాదిగ సంఘం నాయకులు, మహిళలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు మాట్లాడుతూ రత్నాపూర్ గ్రామం మేడిపల్లి శివారు ప్రాంతంలోని సర్వే నంబర్లు 135, 136లో ఉన్న భూమిని కోకాకోలా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం భూసేకరణ లో భాగంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందని తెలిపారు. ఈ భూమిపై తమ సంఘ సభ్యులు గత 50 సంవత్సరాలుగా జీవనోపాధి పొందుతూ వస్తున్నారని పేర్కొన్నారు. భూసేకరణ కారణంగా తమ జీవ-నోపాధికి నష్టం కలుగుతున్నందున తగిన నష్టపరిహారం అందించాలని వారు కోరారు. అసైన్డ్ భూములకు ప్రభుత్వం ఏ విధంగా నష్టపరిహారం అందిస్తుందో, అదే విధంగా తమ సంఘానికి సంబంధించిన భూమికి కూడా నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూడాలని తొట్ల తిరుపతి యాదవ్‌ను కోరారు. దీనిపై స్పందించిన తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ రత్నాపూర్ మాదిగ సంఘం నాయకులు, మహిళలు వివరించిన సమస్యను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, కొమురయ్య గౌడ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ జెడ్పీటీసీ మైదం వరప్రసాద్, మట్ట రాజ్‌కుమార్, బర్ల శ్రీకాంత్, భోగి ప్రకాష్, మాదిగ సంఘం అధ్యక్షులు కండె గట్టయ్య, ఉపాధ్యక్షులు బెజ్జల రాములు, బెజ్జల సంజీవ్, కొడారి సది, వార్డు సభ్యులు కండె సాహితి, కండె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూపై హెచ్ఎంఎస్ నేతల విమర్శలను ఖండించిన సీఐటీయూ నాయకులు




రామగిరి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): సీఐటీయూను విమర్శిస్తూ హెచ్ఎంఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను సీఐటీయూ నాయకులు తీవ్రంగా ఖండించారు. హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ సభ్యత, సంస్కారంతో మాట్లాడాలని, వ్యక్తిగత విమర్శలు, దూషణలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. కార్మిక వర్గం కోసం నిబద్ధతతో పనిచేస్తున్న సీఐటీయూను విమర్శించే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలపై సంఘాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలనే డిమాండ్ సీఐటీయూ చిరకాల వాంఛ అని తెలిపారు. కార్మికులకు సొంతింటి కల నెరవేర్చడంతో పాటు పలు సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ నాయకులు చైర్మన్, డైరెక్టర్లకు మెమోరాండం సమర్పించారని తెలిపారు. దీనిపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తమ వ్యాఖ్యలకు కట్టుబడి ఉండాలని, ఆరోపణలు వాస్తవాలు కాదని తేలితే బాధ్యత వహించాలని సూచించారు. గతంలో కూడా ఇదే విధంగా విమర్శలు చేసిన సందర్భాలు ఉన్నాయని, అయితే చర్చలకు రావాల్సిన సమయంలో వెనుకడుగు వేసిన సందర్భాలను గుర్తు చేసుకోవాలని అన్నారు. బూతులతో కార్మిక సంఘాలను నడిపే రోజులు పోయాయని, విలువలు, విజ్ఞత, ప్రజాస్వామ్య పద్ధతులతో సంఘాలను నడపాలని హితవు పలికారు. అలాగే నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు కలిగే నష్టాలపై కనీసం 15 నిమిషాలు సభ్యతగా, వాస్తవాలతో కార్మికులకు వివరించే విధంగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీఐటీయూపై అనవసర వ్యాఖ్యలు చేస్తే తగిన సమాధానం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు ఈ.కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.డి. అహ్మద్ పాషా, కారం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

# మహిళలకు చీరల పంపిణీ



జైపూర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):జైపూర్ మండలం శెట్‌పల్లిలోని బీఆర్ఎస్ ఫ్రెండ్స్ గణేష్ మండపం వద్ద శుక్రవారం రాత్రి పూజా కార్యక్రమం అనంతరం, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక దృక్పథాన్ని చాటుతూ 6వ వార్డు సభ్యురాలు పొట్లపల్లి స్వరూప తన సొంత ఖర్చులతో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు గత స్థానిక ఎన్నికల సర్పంచ్ అభ్యర్థి మేడి ధనలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై, గ్రామానికి చెందిన 40 మంది పేద మహిళలకు తన చేతుల మీదుగా చీరలను అందజేశారు. పండుగ వేళ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, ఇవి గ్రామాల్లో సోదరభావాన్ని పెంచుతాయని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. చీరలు అందుకున్న మహిళలు వార్డు మెంబర్ పొట్లపల్లి స్వరూపకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సర్కారు ఉపాధ్యాయులకు సన్మానం



జైపూర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):జైపూర్ మండలం శెట్‌పల్లి మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. పోశెట్టి, ఉపాధ్యాయుడు రామ్మోహన్ రావులను స్థానిక నాయకులు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ విద్యాసంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా 'బడిబాట' కార్యక్రమం నిర్వహించి, ఏకంగా 40 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, పాఠశాల బలోపేతానికి వీరు కీలక పాత్ర పోషించారు. పాఠశాల అభ్యున్నతికి వారు చూపుతున్న చొరవను గుర్తించి గ్రామ మాజీ సర్పంచ్ మేడి రవి, బీఆర్ఎస్ నాయకుడు మేడి తిరుపతి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక పాఠశాలలో నాణ్యమైన విద్యనందిస్తూ, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ జంబల మల్లేష్, నాయకులు గద్దం మల్లన్న, మంతెన దేవేందర్, నక్క పోసు, పొట్లపెల్లి స్వరూప, లక్కాకుల మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

రాయికల్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కిరణ్ అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల చదువు, హాజరు, క్రమశిక్షణ, సర్వతోముఖాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎపిసి సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

